ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
బుధవారం 17 డిసెంబరు 2025 www.prajaswaramdailly.com 3 pm

ఇథియోపియన్ సింగర్ల నోట

# 'వందేమాతరం'

ప్రపంచం:
ఇథియోపియన్ సింగర్లు భారత జాతీయ గేయం 'వందేమాతరం' పాడుతున్న వీడియో ను ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. జాతీయ గేయం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో వారు వందేమాతర గేయాన్ని ఆలపించడం తనను కదిలించిందని



రాసుకొచ్చారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా మోదీ ఇథియోపియాకు చేరుకున్న విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం ఆ దేశ ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ మోదీకి విందు ఏర్పాటు చేశారు.



శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ముర్ము హైదరాబాద్కు విచ్చేశారు. హకీంపేట ఎయిర్ పోర్టులో ఆమెకు గవర్నర్ జిష్ణుశర్మ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు ఘనస్వాగతం పలికారు.
- హైదరాబాద్, ప్రజాస్వరం



## విజేతలను అభినందించిన పురం మహేష్

మనోహరబాద్, డిసెంబర్ 17 (ప్రజాస్వరం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన నాయకులను బుధవారం మెదక్ జిల్లా మనోహరబాద్ మండలలంలో బీజేపీ నాయకులు పురం మహేష్ శాలువా తో సత్కరించి అభినందించారు. సాధు సత్యనారాయణ, మూల రత్నమాల అరుణ్ లకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం తో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు రుణపడి వుండాలని వారికి అందుబాటులో ఉండి సేవలందించాలని పురం మహేష్ సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందించి వారి మన్ననలు పొందుతాని వారు తెలిపారు.

# ఓట్ల లెక్కింపు మొదలు

## తెలంగాణ పంచాయతీపోరు..

## 3,752 సర్పంచ్, 28,410 వార్డు స్థానాలకు ఎన్నికలు

హైదరాబాద్, ప్రజాస్వరం
తెలంగాణలో మూడో దశ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ .. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. క్యూలైన్ లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టారు. తొలుత వార్డు స్థానాలు, ఆ తర్వాత సర్పంచ్ ఓట్లు లెక్కిస్తున్నారు. సర్పంచ్ ఫలితాలను ప్రకటించిన అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహిస్తారు. వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించి ఉప సర్పంచ్ ఎన్నిక చేపడతారు. మూడో దశలో మొత్తం 3,752 సర్పంచ్ , 28,410 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి.





### ఓటర్ల బారులు

ఆదిలాబాద్, ప్రజాస్వరంగ
పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసినా నిర్మల్ జిల్లా ముథోల్ పోలింగ్ కేంద్రంలో ఓటర్లు క్యూలైన్‌లో బారులు తీరారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు సిబ్బంది టోకెన్లు అందజేశారు. 10 వేలకు పైగా ఓటర్లు కలిగిన ఈ పంచాయతీలో సర్పంచ్ పదవి కోసం 10 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మరోవైపు ఈ 15 వార్డుల్లో 50 మంది అభ్యర్థుల వరకు పోటీలో ఉన్నారు. దీంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లంతా పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.



## వృద్ధుడికి సహాయం చేసిన ఆర్ఎస్ఐ

మెదక్ డిసెంబర్ 17 (ప్రజా స్వరం)
జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా లో పలు చోట్ల ఎన్నికల్లో ఓటు హక్కు వస్తున్న వృద్ధులకు, వికలాంగులకు సహాయం చేస్తున్న సందర్భాలు మనం ఈ మధ్య కాలంలో చూస్తున్నాం.. ఇదే క్రమంలో బుధవారం ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు సహాయం చేసిన సంఘటన నర్సాపూర్ మండలం లో చోటు చేసుకుంది. మండల పరిధిలో అహ్మద్ నగర్ గ్రామంలో నడవలేని స్థితిలో వస్తున్న వృద్ధుని ఆర్ఎస్ఐ నరేష్ గమనించారు. ఈ సందర్భంగా ఆ వృద్ధుడిని వీల్ చైర్ పై తీసుకువెళ్లి పోలింగ్ కేంద్రానికి చేర్చి, అతడిని ఓటు హక్కు వినియోగించుకునేలా సహాయం చేశాడు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసులు సహాయం చేయడం పలువురు ప్రశంసలు వెలువడుతున్నాయి.

## అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ డిసెంబర్ 17 (ప్రజా స్వరం)





మెదక్ జిల్లా లో మూడో విడత లో 7 మండలాలలో గ్రామపంచాయతీ ఎలక్షన్ల పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికలు జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల వద్ద 163 బి.ఎన్.ఎస్ ఎస్ (144 ) సెక్షన్ అమల్లో ఉందని, కౌంటింగ్ కేంద్రాల వద్ద నలుగురు మంది కంటే ఎక్కువగా గుముగుడి ఉంటే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామ పంచాయతీలో ఎక్కడ కూడా నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడడానికి వీలులేదని ప్రజలందరూ గమనించి సహకరించాలని కోరారు. ఈ నిబంధనలు డిసెంబర్ 18 ఉదయం 10 గంటలవరకు అమలులో ఉంటాయని వివరించారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుందని, కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.


## తొలి సర్పంచ్‌గా ఆ జ్ఞాపకాలు పదిలం

మాసాయిపేట డిసెంబర్ 17 ( ప్రజాస్వరం)
1965లో మాసాయిపేట గ్రామ మొట్టమొదటి సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే విఠల్రెడ్డి గుర్తుచేసుకున్నారు. నేడు ఓటు వేసిన ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో 11 వార్డులతో ఉన్న మాసాయిపేట నేడు 6 పంచాయతీలుగా విడిపోయిందని తెలిపారు. ఆ కాలంలో ఎన్నికల ఖర్చు కేవలం రూ. 1200 మాత్రమేనని, ఆ తర్వాతే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని వివరించారు. గ్రామాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉందన్నారు.



## భారత్‌లో ఫుట్‌బాల్‌కు ఉజ్వల భవిష్యత్ :మెస్సి

అర్జెంటీనా:



అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి భారత్ లో ఫుట్ బాల్ కు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.చివరగా.. అనంత్ అంబానీ జామ్ నగర్ లో నెలకొల్పిన వంతారా వన్యమృగ సంరక్షణ కేంద్రాన్ని సందర్శించాడు. ఈ కార్యక్రమంలో మెస్సితో పాటు అతడి సహచరుడు రోడ్రిగో డి పాల్ , ఉరుగ్వే స్టార్ లూయిస్ సువారెజ్ పాల్గొన్నారు. అనంతరం మెస్సి బృందం భారత్ నుంచి పయనమైంది. అంతకుముందు భారత్ లో తనకు అందిన ఆతిథ్యానికి కృతజ్ఞతలు తెలిపాడు. మెస్సి మూడు రోజులు భారత్ లో పర్యటించిన విషయం తెలిసిందే. కోల్ కతా, హైదరాబాద్ , ముంబయి, దిల్లీలో అభిమానులను పలకరించాడు.

## రాజిరెడ్డి కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగం

మాసాయిపేట డిసెంబర్ 17 (ప్రజాస్వరం)
పంచాయతీ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ స్వగ్రామమైన మాసాయిపేట గ్రామంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ప్రతి ఓటరు తన హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చైతన్యంతోనే ప్రజాస్వామ్యం మరింత బలపడు తుందని ఆయన పేర్కొన్నారు.

